ప్రజాశక్తి

గురువారం 24 ఏప్రిల్ 2025 5 శ్రీ సత్యసాయి





చైర్‌పర్సన్‌పై అవిశ్వాసానికి మద్దతుగా చేయి ఎత్తి ఓటేస్తున్న కౌన్సిలర్లు

అనంత 23

సత్యసాయి 22

◆ 'పది' ఫలితాల్లో ఉమ్మడి జిల్లాకు నిరాశ

◆ చివరి నుంచి నాలుగైదు స్థానాలు

◆ 'అనంత' అధమం

◆ ఉత్తీర్ణతలో బాలికలే టాప్

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

పది పరీక్ష ఫలితాలు అనంత, సత్యసాయి జిల్లాకు నిరాశనే మిగిల్చాయి. చివరి నుంచి నాలుగైదు స్థానాల్లో రెండు జిల్లాలు నిలిచాయి. మొత్తం 26 జిల్లాల్లో చూసినప్పుడు సత్యసాయి జిల్లా 22వ స్థానం రాగా, అనంతపురం జిల్లా 23వ స్థానంలో నిలిచింది. రాష్ట్ర సగటు ఉత్తీర్ణత శాతం 81.14 శాతమయితే అనంతపురం జిల్లా ఉత్తీర్ణత శాతం 70.07 శాతం మాత్రమే సాధించారు. 30,700 మంది పరీక్ష రాయగా 21510 మంది ఉత్తీర్ణత సాధించారు. ఇక సత్యసాయి జిల్లాలో 21,084 మంది పరీక్ష రాశారు. ఇందులో 15,768 పాసయ్యారు. 74.79 శాతం ఉత్తీర్ణత సాధించారు.

బాలికలు టాప్

పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక శాతం ఉత్తీర్ణత సాధించిన వారిలో బాలికలే అధికంగానున్నారు. అనంతపురం జిల్లాలో పరీక్ష రాసిన వారిలో 30,700 ఉన్నారు. వీరిలో బాలురు 15,733 మంది బాలురు ఉండగా, 14,967 మంది బాలికలు పరీక్ష రాశారు. ఇందులో 10,315 మంది బాలురు, 11,195 మంది బాలికలు ఉత్తీర్ణులయ్యారు. బాలురు 65.56 శాతం కాగా, బాలికలు 74.80 శాతం బాలికలు ఉత్తీర్ణత సాధించారు. సత్యసాయి జిల్లాలో 21,084 మంది ఉండగా, బాలురు 10,901 మంది బాలురు, 10,183 మంది బాలికలు పది పరీక్ష రాశారు. 7719 మంది బాలురు, 8049 మంది బాలికలు ఉత్తీర్ణులయ్యారు. బాలురు 70.81 శాతం ఉత్తీర్ణత సాధించారు. 79.04 శాతం బాలికలు ఉత్తీర్ణులయ్యారు.



పాఠశాలల వారీగా ఉత్తీర్ణత

పదవ తరగతి పరీక్షల్లో పాఠశాలల వారీగా చూసినప్పుడు ఎయిడెడ్ పాఠశాలలు నుంచి 406 మంది పరీక్ష రాయగా 309 మంది ఉత్తీర్ణులయ్యారు. 76.11 శాతం ఉత్తీర్ణత సాధించారు. బిసి వెల్ఫేర్ పరిధిలో 365 మంది పరీక్ష రాశారు. 314 మంది ఉత్తీర్ణత సాధించారు. 86.03 శాతం ఉత్తీర్ణులయ్యారు. ప్రభుత్వ పాఠశాలల్లో 1817 మంది పరీక్ష రాశారు. 917 మంది ఉత్తీర్ణులయ్యారు. 50.47 శాతం ఉత్తీర్ణత సాధించారు. కెజిబివి 1218 మంది పరీక్ష రాయగా 884 మంది ఉత్తీర్ణులయ్యారు. 73.58 శాతం ఉత్తీర్ణత సాధించారు. మున్సిపల్ పాఠశాలలు 2083 మంది పరీక్ష రాసి 1145 మంది పాసయ్యారు. 54.97 శాతం ఉత్తీర్ణ వచ్చింది. ఎపిఎంఎస్ 1261 మంది పరీక్ష రాసి 923 మంది పాసయ్యారు. 73.20 శాతం ఉత్తీర్ణత వచ్చింది. ప్రయివేటు అన్ ఎయిడెడ్ 11,807 మంది పరీక్ష రాసి 10,856 మంది ఉత్తీర్ణులయ్యారు. 91.95 శాతం ఉత్తీర్ణులయ్యారు. మైనార్టీ వెల్ఫేర్ పరిధిలో 234 మంది పరీక్ష రాసి 213 మంది పాసయ్యారు. 85.84 శాతం ఉత్తీర్ణత లభించింది. సోషల్ వెల్ఫేర్ 657 మంది పరీక్ష రాసి 562 మంది పాసయ్యారు. 85.54 శాతం ఉత్తీర్ణులయ్యారు. ట్రైబల్ వెల్ఫేర్ 199 మంది పరీక్ష రాయగా 126 మంది పాసయ్యారు. 63.32 శాతం ఉత్తీర్ణత సాధించారు. జిల్లా పరిషత్ హైస్కూల్స్‌లో 10,653 మంది పరీక్ష రాయగా 5261 మంది పాసయ్యారు. 49.39 శాతం ఉత్తీర్ణత సాధించారు.

నెగ్గిన అవిశ్వాసం..!

◆ పదవి కోల్పోయిన కదిరి ఛైర్‌పర్సన్ నజీమున్నీసా

◆ అవిశ్వాసానికి 25 ఓట్లు

◆ 12 మంది కౌన్సిలర్లు గైర్హాజరు

ప్రజాశక్తి-కదిరి టౌన్

ఊహించినట్లుగానే కదిరి మున్సిపల్ ఛైర్‌పర్సన్‌పై అవిశ్వాస తీర్మానం నెగ్గింది. సొంత పార్టీ వైసిపి కౌన్సిలర్లే ఛైర్‌పర్సన్‌ను పదవి నుంచి దింపేస్తూ ఓటేశారు. దీంతో ఛైర్‌పర్సన్ నజీమున్నీసా పదవి నుంచి దిగిపోవడం లాంఛనమే అయ్యింది. ఇటీవల ఛైర్‌పర్సన్‌పై సొంత పార్టీ వైసిపి కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానం నోటీసు ఇచ్చారు. ఈ నేపథ్యంలో శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ టిఎస్.చేతన్ ప్రత్యేక మున్సిపల్ సమావేశాన్ని నిర్వహిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు బుధవారం నాడు కదిరి మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక, అత్యవసర మున్సిపల్ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ఆర్డీవో వివిఎస్.శర్మ ఆధ్వర్యంలో అవిశ్వాస తీర్మానంపై సమావేశాన్ని నిర్వహించారు.

క్యాంపు నుంచి నేరుగా మున్సిపల్ కార్యాలయానికి..

అసమ్మతి కౌన్సిలర్లు గత వారం రోజులుగా క్యాంప్‌లోకి వెళ్లారు. క్యాంపు నుంచి నేరుగా ప్రత్యేక బస్సులో కదిరి మున్సిపల్ కార్యాలయానికి బుధవారం ఉదయం 10.50 నిమిషాలకు చేరుకన్నారు. మున్సిపాల్టీలో మొత్తం 36 వార్డులు ఉండగా ఇందులో 24 మంది కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానం ఓటింగ్‌లో పాల్గొన్నారు. ఎక్స్‌అఫిషియో స్థానంలో కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పాల్గొన్నారు. ఎక్స్‌అఫిషియో సభ్యునితో కలిసి 25 మంది కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానానికి మద్దతుగా ఓటేశారు. మెజార్టీ కౌన్సిలర్లు ఓటేయడంతో అవిశ్వాస తీర్మానం నెగ్గింది. ఛైర్‌పర్సన్‌తో సహా 11 మంది కౌన్సిలర్లు సమావేశానికి గైర్హాజరయ్యారు. అవిశ్వాసం నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా కదిరి డీఎస్పీ శివనారాయణ స్వామి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ప్రాంతంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. అవిశ్వాస తీర్మానం అంకం పూర్తవడంతో నూతన ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్మన్ల ఎన్నిక జరగనుంది. ఉన్నతాధికారుల ఆదేశాల అనంతరం ఈ ఎన్నికను నిర్వహించనున్నారు.

ఫలించని వైసిపి విప్ జారీ

కదిరి ఛైర్‌పర్సన్ స్థానాన్ని నిలుపుకోవాలని వైసిపి అధిష్టానం చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. సొంత పార్టీ కౌన్సిలర్లకు విప్ జారీ చేసినా వారు ఛైర్‌పర్సన్‌కు వ్యతిరేకంగానే చేతులెత్తి ఓటేశారు. 2021లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పట్టణంలో 36 వార్డులు ఉండగా అందులో 30 వార్డుల్లో వైసీపీ, ఐదు స్థానాల్లో టిడిపి, ఒక ఇంటిపెండెంట్ అభ్యర్థి విజయం సాధించారు. మెజార్టీ కౌన్సిలర్లు వైసిపి దక్కించుకోవడంతో రెండున్నరేళ్ల ఒప్పంద కాలపరిమితితో ఛైర్‌పర్సన్‌గా నజీమున్నీసాను ఎన్నుకున్నారు. కాగా ఛైర్‌పర్సన్‌పై సొంత పార్టీ కౌన్సిలర్ల నుంచి వ్యతిరేకత వ్యక్తం అవుతూ వచ్చింది. దీనికి తోడు సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి అధికారం కోల్పోవడంతో ఆమెపై అసమ్మతి మరింత ఎక్కువైంది. ఈ నేపథ్యంలో ఛైర్‌పర్సన్‌కు వ్యతిరేకంగా అవిశ్వాసం తీర్మానం ప్రవేశపెట్టి ఆమెను పదవి నుంచి దించేశారు.



ఓటింగ్‌కు ప్రత్యేక బస్సులో మున్సిపల్ కార్యాలయానికి వస్తున్న కౌన్సిలర్లు

ఉత్తమ సర్పంచి ఎంపికలో అయోమయం

ప్రజాశక్తి - చిలమత్తూరు

ఉత్తమ సర్పంచి ఎంపికలో అయోమయం నెలకొంది. పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉత్తమ సేవలు అందించిన పంచాయతీలను అధికారులు ఎన్నిక చేస్తారు. చిలమత్తూరు మండలం దేమకేతేపల్లి సర్పంచి ఈడిగ తిరుమలేష్ ఉత్తమ సర్పంచ్ అవార్డుకు ఉన్నతాధికారులు ఎంపిక చేశారు. ఈ అవార్డును ఇస్తున్నట్లు అధికారులు కూడా సదరు సర్పంచికి సమాచారం ఇచ్చారు. అవార్డు తీసుకునేందుకు ఆయన గురువారం వెళ్లాల్సి ఉంది అయితే టిడిపి నేతలు ఒత్తిళ్ల కారణంగా ఉన్నఫలంగా సర్పంచి తిరుమలేశ్ పేరును తొలగించి మరొకరి పేరును ప్రతిపాదించినట్లు సమాచారం. అధికారికంగా ప్రకటించిన పేరుని ఉద్దేశపూర్వకంగానే తొలగించి టిడిపి నేతలు వివక్షకు పాల్పడినట్లు సర్పంచి తిరుమలేశ్ విమర్శించారు. గత వైసిపి ప్రభుత్వంలో సర్పంచిగా ఎన్నికైన తిరుమలేష్ పంచాయతీలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారు. సొంత నిధులు వెచ్చించి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ఈ అంశాలను పరిగణలోకి తీసుకున్న జిల్లా పంచాయతీ అధికారి ఈడిగ తిరుమలేష్ పేరును ప్రతిపాదిస్తూ ఉన్నతాధికారులకు లిస్టు పంపారు. అవార్డుకు ఎంపిక చేసి తనకు సమాచారం కూడా ఇచ్చి తిరిగి మరొకరు పేరు చేర్చడం ఎందుకని తిరుమలేష్ ఈ సందర్భంగా ప్రశ్నిస్తున్నారు. అలా అయితే మొదటే తన పేరు ప్రతిపాదించకుండా మరో సర్పంచి పేరు ప్రతిపాదించి ఉండాల్సిందన్నారు. కేవలం తాను వైసిపిలో ఉన్నాన్న కారణం చేత తన పేరు తొలగించారని ఆయన ఆరోపించారు. ఈవిషయంపై ఇఒఆర్‌డి ప్రభుదాస్‌ని వివరణ కోరగా ఉన్నతాధికారులు టేకులోడు సర్పంచి సరోజమ్మ ను ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. లిస్ట్ పెట్టమని పలుమార్లు సంప్రదించగా అనారోగ్యం కారణంగా ఇఒఆర్‌డి పోస్టు నుంచి వైదొలినట్లు ఆయన తెలిపారు.

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

ప్రజాశక్తి - కొత్తచెరువు

పేదల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఈఎస్ వెంకటేష్ విమర్శించారు. మండల పరిధిలోని ఇరగంపల్లి, మామిళ్లికుంట క్రాస్ నుండి సిపిఎం నాయకులు, ప్రజలు బుధవారం ఉదయం పాదయాత్రగా నడుచుకుంటూ వచ్చి తహశీల్దార్‌కార్యాలయం వద్దకు చేరుకున్నారు. అనంతరం కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఎస్ వెంకటేష్ మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా పేద ప్రజల గురించి పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. పేదలకు గ్రామాల్లో శ్మశాన వాటిక లేక కాలువ గట్టుల్లోను నది పరివాహ ప్రాంతాల్లో ఖననం చేసుకుంటున్నారని వాపోయారు. దేశానికి స్వతంత్రం వచ్చి 78 సంవత్సరాలు అవుతున్న నేటికీ గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టుబడిదారులకు రాయితీలు కల్పిస్తూ పేదల సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తున్నాయన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు హామీల ఆశ చూపి ఆతరువాత వాటిని నెరవేర్చడంలో విఫలమవుతున్నారన్నారు. తక్షణమే ప్రజల సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. శ్మశాన వాటిక లేని గ్రామాల్లో స్థలాలు కేటాయించాలన్నారు. పది రోజుల లోపల నెరవేర్చకపోతే తహశీల్దార్‌కార్యాలయం వద్ద నిరాహార దీక్ష చేపడతామన్నారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ బాలాంజనేయులుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి బేల అంజి, మండల కార్యదర్శి ముత్యాలు, కళాకారుల సంఘం జిల్లా కార్యదర్శి నాగరాజు, శాఖ కార్యదర్శి రమాదేవి, పోతక్క, గురప్ప, లక్ష్మక్క ,గౌరమ్మ, లక్ష్మీ నరసింహ, భాష , రామాంజి, గంగాద్రి తదితరులు పాల్గొన్నారు.

'పది'లో ఎల్ఆర్‌జి విద్యార్థుల అత్యుత్తమ ఫలితాలు

ప్రజాశక్తి-హిందూపురం

మండల పరిధిలోని కిరికెర ఎల్ఆర్‌జి విద్యాలయ విద్యార్థులు పది ఫలితాలలో ఆల్ టైం రికార్డు సృష్టించినట్లు పాఠశాల హెచ్ఎం ప్రసాద్, ఎఒ నంజీవరెడ్డి తెలిపారు. ధారిక 582, గీత సాహితి 581, వైశాలి 579, సాయి అలేఖ్య 573, మోహిత్ కుమార్ 571 మార్కులు సాధించారన్నారు. 138 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 127 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల సెక్రటరీ బాలసుందరంతో, హెచ్ఎం ప్రసాద్, ఎఒ నంజీవ్ రెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.



ధారిక



గీత సాహితి



వైశాలి

ఓడి చెరువు విద్యార్థుల ప్రతిభ







ప్రజాశక్తి - ఓబుళదేవర చెరువు

పది పరీక్ష ఫలితాలలో ఓడిసి మండలంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. కేజీబీవీ పాఠశాలలో మొత్తం 378 మంది విద్యార్థులకు గాను 250 మంది విద్యార్థులు ఉత్తీర్ణత అయ్యారు. గౌనిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన గౌతమ్ కుమార్ 586 మార్కులు సాధించాడు. ఓడిసి జెడ్పి ఉన్నత పాఠశాల జరుగుతున్న విద్యార్థులు దాదా పీర్ 579 మార్కులు అజిత్ కుమార్ 570 సాధించారు. ఓడిసి కేజీబీవీ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని హారిక 562 మార్కులు సాధించింది. పది పరీక్ష ఫలితాలలో ప్రతిభ చూపిన విద్యార్థులను ఆయ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు అభినందించారు.

ప్రయివేటు పాఠశాలల హవా

పది పరీక్షల్లో ప్రయివేట పాఠశాలల విద్యార్థులు ప్రతిభ కనపర్చారు. స్థానిక వశిష్ట పాఠశాలలో పదో తరగతి చదువుతున్న గౌతంరెడ్డి 597 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచారు.ఇదే పాఠశాలలో నవదీర్ నాయుడు 591 మార్కులు, వర్షిని 586 మార్కులు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ పిట్టా శివశంకర్ రెడ్డి తెలిపారు. రెయిన్‌బో పాఠశాలలో లయశ్రీ 596, వైష్ణవి 587, తేజస్విని 585 మార్కులు సాధించినట్లు స్కూల్ కరెస్పాండెంట్ జయసింహారెడ్డి తెలిపారు.

రైతుల సమస్యల పరిష్కారానికి పోరాటం : ఎపి రైతుసంఘం

ప్రజాశక్తి - మడకశిర

రైతుల సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తామని ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు హరి, జంగాలపల్లి పెద్దన్న తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం పట్టణంలోని ప్రగతి జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. పరిగి, మడకశిర మండలంలోని సుమారు 11గ్రామాలలో 2600 ఎకరాల భూమిని 21 సంవత్సరాల కిందట రసాయి కంపెనీ కోసం తీసుకున్నారన్నారు. ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేసి, ఇంటికో ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. అయితే ఇప్పటికీ పరిశ్రమలు ఏర్పాటు చేయలేదన్నారు. దీంతో రైతులకు భూములను తిరిగివ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సోలార్ విద్యుత్ కోసం మడకశిర, గుడిబండ మండలలో రైతుల భూములను కారు చౌకగా తీసుకొని, భూములపై హక్కులు కొల్పయే విధంగా అగ్రిమెంట్ చేసుకోవడానికి, ప్రజా ప్రతినిధుల ద్వారా ప్రయత్నం జరుగుతోందన్నారు. సోలార్ వలన కార్పొరేట్లకు కోట్లాది రూపాయలు లాభం వస్తుందన్నారు. రైతు నష్టపోవడమే కాకుండా భూమి పై సర్వహక్కులు కోల్పోతాడన్నారు. వెంటనే భూసేకరణ ఆపాలని డిమాండ్ చేశారు. అలాగే హంద్రీ నీవా కాలువ లైనింగ్ పనులవలన రైతులకు నష్టం జరుగుతుందన్నారు. మడకశిర బ్రాంచి కెనాల్‌ను వెడల్పు చేసి, చెరువు లన్నింటి ని నీటితో నింపాలన్నారు. పంట రుణాలకు వడ్డీ మాత్రమే కట్టించు కొని రెన్యూవల్ చేయాలని స్కేల్ అఫ్ ఫైనాన్స్ కింద ఎకరాకు రూ. 50 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా కమిటీ సభ్యులు సి ఆర్ రెడ్డి, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రామాంజినేయులు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఈరేష్, రైతులు పాల్గొన్నారు.

రైతులను ఇబ్బంది పెట్టొద్దు

ప్రజాశక్తి - తనకల్లు

పంట రుణాల రెన్యువల్ విషయంలో రైతులను ఇబ్బంది పెట్టొంద్దని వామపక్ష పార్టీల నాయకులు కోరారు. ఈ మేరకు బుధవారం మండల పరిధిలోని కొక్కంటి క్రాస్ లోని యూనియన్ బ్యాంక్ వద్ద ఏపీ రైతు సంఘం, సిపిఎం, సిపిఐ, వామపక్షాల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత కరువు పరిస్థితుల నేపథ్యంలో కేవలం వడ్డీని మాత్రమే కట్టించుకుని రుణాలను రెన్యువల్ చేయాలని కోరారు. అసలు,వడ్డీ కట్టి రుణాలు రెన్యువల్ చేసుకోవాలని బ్యాంకర్లు చెబుతుండటంతో రైతులు దిక్కుతోచని స్థితిని ఎదుర్కొంటున్నారన్నారు. దళారీల ప్రయేయాన్ని నివారించాలన్నారు. ఈ విషయంపై బ్యాంకర్లు పునరాలోచించి వడ్డీ మాత్రమే కట్టించుకుని రుణాలను రెన్యువల్ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా బ్యాంకుకు వచ్చే రైతుల కోసం బ్యాంకు వద్ద తాగునీరు, నీడ ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం బ్యాంకు మేనేజర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వివి రమణ, ఏపీ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు శివన్న, సిపిఐ మండల అధ్యక్షుడు రెడ్డప్ప, కాంగ్రెస్ మాజీ కన్వీనర్ తోపు పారేసు తదితరులు పాల్గొన్నారు.

జగన్ మాటలు హాస్యాస్పదం

ఛైర్‌పర్సన్ అవినీతితో అటకెక్కిన అభివృద్ధి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

ప్రజాశక్తి - కదిరి టౌన్

వైసీపీ అధినేత జగన్ తమ పార్టీకి చెందిన కౌన్సిలర్లును కూటమి ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని స్థానిక ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ అన్నారు. ఈసందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. కదిరిలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ అవినీతి, అసమర్థ నాయకత్వంతో స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీగా ఉన్న కదిరి అభివృద్ధిలో వెనుకబడిందని అన్నారు. ఛైర్‌పర్సన్ వ్యవహారాన్ని సొంత పార్టీ సభ్యులే వ్యతిరేకించారని ఆ వ్యతిరేకతతో తమ అసమ్మతిని తెలియజేస్తూ తిరుగుబాటు చేశారని చెప్పారు. అందులో భాగంగా అవిశ్వాస తీర్మానాన్ని ముందుకు తీసుకొచ్చారని దీంతో తమ పార్టీకి చెందిన కౌన్సిలర్లు మద్దతుతో చైర్పర్సన్‌పై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశ పెట్టారని చెప్పారు. ఈ అవిశ్వాసంలో 25 మంది సభ్యుల మద్దతు తో ఛైర్‌పర్సన్‌ను గద్దెదింపారని తెలిపారు. అభివృద్ధిని కాంక్షిస్తూ వైసీపీ కి చెందిన సభ్యులు తమతో కలిసి పనిచేసేందుకు ముందుకు రావడం హర్షణీయమని అన్నారు. మున్సిపాల్టీని అభివృద్ధి పథంలో నడిపేందుకు సమిష్టిగా ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. అవిశ్వాసానికి మద్దతు తెలిపిన వైసిపి కౌన్సిలర్లకు ధన్యవాదాలు తెలిపారు.ఈ సమావేశంలో కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ వివేకానంద విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి - గోరంట్ల







పట్టణంలోని శ్రీ వివేకానంద పాఠశాల విద్యార్థులు టెన్త్ ఫలితాలలో ప్రభంజనం సృష్టించారు. పాఠశాలలో వందశాతం ఉత్తీర్ణత నమోదయిందని హెచ్ఎం శివనాగేశ్వరప్ప తెలిపారు. పాఠశాలకు చెందిన జస్వంత్ సింహారెడ్డి 594, రోహిత్ 593, సాయి వత్సల 593 మార్కులు సాధించారన్నారు. 590 పైన మార్కులు ఆరుగురు, 580 మార్కులు 18 మంది విద్యార్థులకు, 550 పైన 44 మంది విద్యార్థులకు వచ్చాయన్నారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించింది.

సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు



షేక్‌సమీర



నూహా



మిస్బ

ప్రజాశక్తి-హిందూపురం

సాధారణ విద్యార్థులచే అసాధారణ ఫలితాలను సాధిస్తున్న ఏకైక విద్యాసంస్థ ఆల్ అమీన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ అని ఆ పాఠశాల కరస్పాండెంట్ రియాజ్ పేర్కొన్నారు. పది ఫలితాలలో పాఠశాలలో 92 శాతం ఉత్తీర్ణత సాధించడంతో పాటు షేక్ సమీర 566, నేహా 490, మిస్బ 462, రీహాన్, పి అయిషా, అఫ్రీన్ లు 441లు మార్కులు సాధించారన్నారు. ప్రతిభా విద్యార్థులను హెచ్ఎం న్యామతున్నీసా, ఉపాధ్యాయులు అభినందించారు.

పది ఫలితాల్లో బాలికల హవా



రజిత



లతిక

ప్రజాశక్తి - లేపాక్షి

పదవతరగతి పరీక్ష ఫలితాల్లో మండల వ్యాప్తంగా బాలికలు తమ హవా కొనసాగించారు. మండలంలో 12పాఠశాలలకు సంబంధించి 715మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 546 మంది ఉత్తీర్ణత సాధించారు. అందులో బాలికలు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. తారక రామారావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని రజిత 591మార్కులతో మొదటి స్థానంలో నిలిచింది. కస్తూరి బా పాఠశాలకు చెందిన లతిక 542 మార్కులు సాధించింది. ప్రతిభా విద్యార్థులను తహశీల్దార్ సౌజన్య లక్ష్మి, మండల

జిల్లావ్యాప్తంగా 74.79 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి - కొత్తచెరువు

పదవ తరగతి పరీక్షల్లో శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా 74.79 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని డీఈవో కిష్టప్ప తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 21,084మంది పరీక్షలు రాయగా ఇందులో బాలురు 7719 మంది, బాలికలు 8049 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది జిల్లా వ్యాప్తంగా పది శాతం పైగా ఉత్తీర్ణత శాతం తగ్గిందన్నారు. పదవ తరగతి ఓపెన్ స్కూల్లో పరీక్షల ఫలితాలలో జిల్లా వ్యాప్తంగా 605 మంది పరీక్షలు రాయగా 201 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు.

ఉగ్ర దాడిని ఖండించిన రఘువీరారెడ్డి

ప్రజాశక్తి మడకశిర రూరల్

ఉగ్రవాదుల దాడిని సి డబ్ల్యూ సి సభ్యులు రఘువీరారెడ్డి తీవ్రంగా ఖండించారు. దేశ భద్రతకు ముప్పు కలిగించే చర్యలకు పాల్పడే ఉగ్రవాదులపై ఉక్కు పాదం మోపాలని వారి కేంద్రప్రభుత్వాన్ని కోరారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

పది' ఫలితాల్లో 'టీచ్' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - రొద్దం


పదోతరగతి పరీక్ష ఫలితాల్లో మండలంలోని టీచ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు మండలంలోని మొదటి మూడు స్థానాలను కైవసం చేసుకున్నట్లు టీచ్ హైస్కూల్ కరస్పాండెంట్ ఆర్. కే. తిమ్మారెడ్డి తెలిపారు. ఈ పాఠశాలలో 33 మంది విద్యార్థులు పరీక్షలు రాయిగా 32 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. ఇందులో పి. తేజస్విని ఆరువందల మార్కులకు 587, బి.వందన 580, లోహిత్ గౌడ్ 572 మార్కులు సాధించి మండల టాపర్లుగా నిలిచారన్నారు. 500లకు పైగా 11 మంది విద్యార్థులు సాధించారని తెలిపారు.


తేజస్విని


వందన


లోహిత్‌గౌడ్

హరీష్ స్కూల్‌లో వందశాతం ఉత్తీర్ణత



ప్రజాశక్తి - కదిరి టౌన్

పది ఫలితాలలో రూరల్ పరిధిలోని హరీష్ స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సష్టించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కిరణ్ మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు పది ఫలితాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించి కదిరిలో మొదటి స్థానం దక్కించుకున్నట్లు చెప్పారు. పాఠశాలకు చెందిన టి. చరణ్ 584, ఎస్. శరణ్య 583, కె. శ్రీజారెడ్డి 582 మార్కులు సాధించి స్కూల్ టాపర్లుగా నిలిచారన్నారు. 500 మార్కులకు పైగా 34 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ వివరించారు. మంచి ఫలితాలు సాధించడంలో కృషి చేసిన ఉపాధ్యాయులకు, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రిన్సిపల్ అభినందనలు తెలిపారు.

'పాంచజన్య' విద్యార్థుల విజయకేతనం

ప్రజాశక్తి-హిందూపురం

పట్టణంలోని పాంచజన్య పాఠశాల విద్యార్థులు పది ఫలితాలలో ప్రభజనం సృష్టించినట్లు పాఠశాల అధ్యక్షులు పాంచజన్య శ్రీనివాసులు తెలిపారు. 98 శాతం ఉత్తీర్ణీత సాధించారన్నారు. పాఠశాలకు చెందిన వెన్నల 580, కావ్య శ్రీ 573, బ్రింద 572, ప్రణమ్య వజ్రం 570, యషశ్వణి 570, మెహేక్ 519 మార్కులు సాధించారన్నారు. 23 మంది విద్యార్థులు 550 మార్కులకు పైగా,50 శాతం మంది విద్యార్థులు 500 మార్కులకు పైగా సాధించారన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అద్యక్షులు శ్రీనివాసులు, సెక్రేటరీ నందకుమార్, ప్రిన్సిపల్ గాయిత్రి, ఎఒ భాస్కర్, పాఠశాల సుపరింటెండెంట్ విజయేంద్ర, ఎహెచ్ఎంలు షేక్ అబ్దుల్ రజాక్, సతీష్, శశికళతో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.


వెన్నల


కావ్య శ్రీ


బ్రింద

బ్లూమూన్ విద్యార్థుల ప్రభంజనం


ఆకాష్‌కుమార్‌రెడ్డి


సాయి పూర్ణిమ


కౌశల్‌రెడ్డి


ప్రజాశక్తి - కదిరి టౌన్

పదవ తరగతి ఫలితాలలో బ్లూమూన్ విద్యార్థులు వంద శాతం ఫలితాలతో ప్రభంజనం సృష్టించారు. పాఠశాలకు చెందిన ఆకాష్ కుమార్ రెడ్డి 589 , జీ సాయి పూర్ణిమ 587, ఎం కౌశల్ రెడ్డి 586, షారుక్ 585, ఎస్ ఎం డి యాసిన్ 585, బాలాజీ 584, సాయి దివ్యంకితా 583, రెడ్డి నరసింహ 581 మార్కులతో విజయ డంకా మోగించారు. ఈ సందర్భంగా బ్లూమూన్ విద్యాసంస్థల చైర్మన్ శివశంకర్ మాట్లాడుతూ ప్రతి ముగ్గురు విద్యార్థులలో ఇద్దరు విద్యార్థులు 500 మార్కులపైన సాధించారన్నారు. మెరుగైన ఫలితాలు సాధించడంలో కృషి చేసిన ఉపాధ్యాయులకు, సహకరించిన తల్లి దండ్రులకు అభినందనలు తెలిపారు.

శ్రీ చైతన్య విద్యార్థుల విజయభేరి

ప్రజాశక్తి - గోరంట్ల

పట్టణంలో మార్కెట్ యార్డ్ సమీపాన ఉన్న శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు పది ఫలితాల్లో విజయభేరి మోగించారు ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాలలో వందశాతం ఉత్తీర్ణత నమోదయిందన్నారు. వివేకానంద రెడ్డి 596, చరిత రెడ్డి 595 మార్కులు సాధించారన్నారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఏజీఎం సుబ్బారెడ్డి అభినందించారు.


వివేకానందరెడ్డి

'బాలాజీ' విద్యార్థుల విజయదుందుభి







ప్రజాశక్తి - నల్లమాడ

మండల కేంద్రంలోని పాత బాలాజీ పాఠశాల విద్యార్థులు పది ఫలితాల్లో ప్రతిభ కనపర్చారు. 19 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందరూ ఉత్తీర్ణత సాధించారు. వై.శివ సాయి కుమార్ రెడ్డి 546, పి.వందన 522, బి. కౌశిక్ 521, డి. హర్షిత 512, కె. రాజేష్ 510, అభినయ 509 మార్కులు సాధించారన్నారు. అంతేకాక 19మంది విద్యార్థులలో ఫస్ట్ క్లాస్ 17 మంది విద్యార్థులు, మిగతా ఇద్దరూ సెకండ్ క్లాసులో పాసయ్యారు. ఇంతటి గొప్ప విజయాన్ని అందించిన విద్యార్థులకు పాఠశాల డైరెక్టర్ పోలే వెంకటరెడ్డి, కరస్పాండెంట్ పోలే స్వర్ణలత, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

ఉదయ్ కిరణ్ పాఠశాల విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి - గోరంట్ల

మండలంలోని గుమ్మయ్య గారి పల్లి క్రాస్ లో ఉన్న ఉదయ్ కిరణ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు టెన్త్ ఫలితాలలో ప్రభంజనం సృష్టించారు ఈ సందర్భంగా కరెస్పాండెంట్ సుబ్రమణ్యం మాట్లాడుతూ తమ పాఠశాలకు చెందిన టెన్త్ విద్యార్థులు అధిక మార్కులు సాధించారన్నారు లోకేష్ 571, షేక్ జయనాబీ 560, కార్తీక్ 555, జీ లోకేష్ 554 మార్కులు సాధించారన్నారు. మొత్తం 96శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఆయన అభినందించారు.


లోకేష్


జయనాబీ

పదిలో ఎస్ఎస్‌విఎన్ టాప్

ప్రజాశక్తి:- చిలమత్తూరు

పది ఫలితాలలో మండలంలోని శ్రీసాయి ఏసు విద్యానికేతన్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. ండవ స్థానంలో ఎంజెపి గురుకుల పాఠశాల విధ్యార్థులు నిలిచారు. మండల వ్యాప్తంగా 8 ప్రభుత్వ, ఒక ప్రయివేటు పాఠశాల ఉండగా 521 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. వీరిలో 311 మంది విద్యార్థులు పాసయ్యారని మండల విద్యాశాఖ అధికారి సల్మాన్ రాజ్ తెలిపారు. మండల స్థాయిలో మొదటి స్థానంలో శ్రీ సాయి ఏసు విద్యానికేతన్ పాఠశాల విద్యార్థిని రక్షిత (589), రెండవ స్థానంలో ఎంజెపి విద్యార్థిని స్పందన (587) మూడవ స్థానంలో షేక్ లియాజ్ (585) నిలిచారని వెల్లడించారు.


రక్షిత


స్పందన


షేక్ లియాజ్

సత్తా చాటిన ప్రగతి, గ్లోబల్ జెన్ విద్యార్థులు

ప్రజాశక్తి-పెనుకొండ

పదవ తరగతి ఫలితాల్లో స్థానిక ప్రగతి, గ్లోబల్ జెన్ పాఠశాలల విద్యార్థులు సత్తా చాటారు. గ్లోబర్ జైన్ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనపరచి మార్కుల ప్రభంజనం సృష్టించారు. పాఠశాలకు చెందిన సహద్ధి, తనుశ్రీ 593 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. సాయి ప్రణీత 591 మార్కులతో ద్వితీయస్థానంలో నిలిచింది. మొత్తం 50 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 25 మందికి పైగా 500 మార్కులు సాధించడం గర్వించదగ్గ విషయమనిపాఠశాల కరస్పాండెంట్ శ్రీ నివాసులు, ప్రగతి మంజువాణి అన్నారు. ఈ సందర్భంగా వారు ప్రతిభా విద్యార్థులను అభినందించారు. గణితం, విజ్ఞాన శాస్త్రంలో 10 మంది విద్యార్థులు వందకు వంద మార్కులు మార్కులు సాధించారని చెప్పారు. అదేవిధంగా ప్రగతి పాఠశాలలో డి.సాయి లిఖిత 568 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. తాహిర్ 567 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారు. పాఠశాల 96 శాతం ఉత్తీర్ణత సాధించిందని పాఠశాల యాజమాన్యం తెలిపింది.

బాలికల గర్ల్స్ హైస్కూల్లో... జిల్లా పరిషత్ గర్ల్స్ హైస్కూల్ పదవ తరగతి ఫలితాలలో ప్రభంజనం సృష్టించిందని ప్రధానోపాధ్యాయురాలు జ్యోతిలత అన్నారు. తమ పాఠశాల విద్యార్థునులు మండల స్థాయిలో అత్యధిక ప్రతిభ కనపర్చి మొదటి స్థానంలో నిలిచారన్నారు. ఎస్. బీబీ అమినా 585 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. అఫియా 539 మార్కులతో రెండవ స్థానంలో , ప్రవళిక 538 మార్కులతో తృతీయ స్థానం లో నిలిచిందన్నారు. 50 శాతం విద్యార్థినులు ఫస్ట్ క్లాస్ తో ఉత్తీర్ణత సాధించడం గర్వంగా ఉందని ప్రధానోపాధ్యాయురాలు తెలిపారు.








అత్యుత్తమ మార్కులు సాధించిన గ్లోబల్ జెన్ విద్యార్థులు

రొద్దం విద్యార్థుల అత్యుత్తమ ఫలితాలు


జీవన్


రోహిత్


తరుణ్

ప్రజాశక్తి - రొద్దం

పదవ తరగతి ఫలితాల్లో మండలంలోని ఆర్. మరవపల్లి గ్రామంలో ఉన్న మహాత్మ జ్యోతిరావు బాపులే పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. 2024-25 విద్యా సంవత్సరంలో 35 మంది విద్యార్థులకు గాను, 33 మంది విద్యార్థులు పాసయ్యారు. ఇందులో ముగ్గురు విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపల్ అనిత తెలిపారు. ఎం. జీవన్ 550, జి. రోహిత్ 549, కె. తరుణ్ 543 మార్కులు సాధించినట్లు తెలిపారు. దీంతో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, ఉత్తమ బోధన అందించిన ఉపాధ్యాయులను ప్రిన్సిపల్ అభినందించారు. అదేవిధంగా నారనాగేపల్లి హై స్కూల్ నందు 27 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 13 మంది విద్యార్థులు పాస్ అయినట్లు పాఠశాల సిబ్బంది తెలిపారు. పెద్ద గువ్వల పల్లి హై స్కూల్ నందు 13 మంది విద్యార్థులు పరీక్షలు రాయిగా ఐదు మంది విద్యార్థులు పాస్ అయ్యారు.కొగిర పాఠశాలలో 45కి గాను 32మంది, తురకలపట్నంలో 30 మందికి 26, రొద్దం ప్రభుత్వ పాఠశాలలో 67 మందికి 22, చోలెమర్రి 32మందికి 17, దొడగట్టలో 13మందికి ఏడుగురు, పెద్దమంతురులో 46 మందికి 32, మదర్ హైస్కూల్‌లో 13మందికి 9మంది పాసయ్యారు. మండలంలో ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలలు కలిపి 68 శాతం ఉత్తీర్ణత శాతం నమోదయినట్లు మండల విద్యాశాఖాధికారులు తెలిపారు.

వాల్మీకి స్కూల్ విద్యార్థుల జయకేతనం

ప్రజాశక్తి - కదిరి టౌన్

పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో వాల్మీకి స్కూల్ విద్యార్థులు విజయకేతనం ఎగుర వేశారు. 10 మంది విద్యార్థులు 590 కి పైగా 32 మంది విద్యార్థులు 580 కి పైగా మార్కులు సాధించారు. 130 మంది విద్యార్థులు 550 కి పైన మార్కులు సాధించారు. పాఠశాలకు చెందిన సి పూజిత 597, వై జస్మిత 594, ఆర్ జాహ్నవి 593, ఎస్ ఫైజ 592, పి దీపికా 592, వైష్ణవి 592 ,ఎస్ మృదుల 591, ధనుశ్రీ 591, చేతన శర్మ 590, కె పార్థివ్ 590 మార్కులు సాధించారు. 263 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారు. ఈ సందర్భంగా వాల్మీకి స్కూల్ అధినేతలు పి వి పవన్ కుమార్ రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఇంతటి ఘన విజయాన్ని సొంతం చేసుకున్న విద్యార్థులను,ఉత్తమ ఫలితాలు సాధించడానికి కృషి చేసిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు.







సరస్వతి విద్యామందిరం ప్రతిభ

ప్రజాశక్తి-హిందూపురం

పట్టణంలోని శ్రీ సరస్వతి విద్యామందిరం ఉన్నత పాఠశాల విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల ప్రధానాచార్యులు అశోక్ కుమార్ తెలిపారు. 18 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 16 మందిఉత్తీర్ణత సాధించారన్నారు. 521 మార్కులతో బి స్రవంతి ప్రథమ స్థానం, 510 మార్కులతో ఆర్ పి సుమేర్ సింగ్ ద్వితీయ స్థానం, 489 మార్కులతో అర్చన తతీయ స్థానంలో నిలిచారన్నారు. ప్రథమ స్థానంలో 14 మంది, ద్వితీయ స్థానంలో ఒకరు, తృతీయ స్థానంలో ఒకరు ఉత్తీర్ణత సాధించారన్నారు. విజయం సాధించిన విద్యార్థులను కమిటి సభ్యులు, ప్రధానాచార్యులు ఆంధ్రరత్నం అశోక్ కుమార్, ఆచార్యులు రాఘవేంద్ర, సోమశేఖర్, ప్రశాంతి, పూజ, లక్ష్మినరసు, రాధమ్మ, అనంత పద్మనాభ రావు తదితరులు అభినందించారు.





సత్తా చాటిన షిర్డీ సాయి విద్యార్థులు


లిఖిత్‌కృష్ణ రాథోడ్


కుసుమ కుమారి


అనీస్

ప్రజాశక్తి - కదిరి టౌన్

పదవ తరగతి పరీక్ష ఫలితాలలో షిర్డీ సాయి విద్యార్థులు రాణించారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు లికిత్‌కృష్ణ రాథోడ్ 561, జీ కుసుమ కుమారి 560, కెఎస్ఎండి అనీస్ 518 మార్కులు సాధించారు. ఈసందర్భంగా షిర్డీసాయి స్కూల్ కరస్పాండెంట్ పసుపులేటి సురేష్ మాట్లాడుతూ తమ పాఠశాలలో చదివిన విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారన్నారు. ఇంతటి ఘనమైన ఫలితాలు సాధించడంలో కృషి చేసిన ఉపాధ్యాయులను అభినందించారు.

నారాయణ విద్యార్థుల రాష్ట్రస్థాయి ప్రతిభ


స్రవస్థి


హేమంత్

ప్రజాశక్తి-హిందూపురం

పట్టణంలోని పాండురంగనగర్‌లో ఉన్న నారాయణ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబర్చినట్లు పాఠశాల ఎజిఎం రమేష్ బాబు, ప్రిన్సిపల్ రాజేష్ తెలిపారు. పాఠశాలకు చెందిన గాలి స్రవస్థి 598, హేమంత్ 595, వైష్ణవి 593, తేజచరణ్ 591, నిహారిక 591 మార్కులు సాధించారన్నారు. వీరితో పాటు చాల మంది విద్యార్థులు 500 మార్కులకు పైగా సాదించారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రభాకర్ రెడ్డి, కోఆర్డినేటర్ ప్రేమ్ సాగర్, ఎఒలు నవీన్ కుమార్, ముత్యాలన్న, అకడమిక్ డీన్ పరమేష్, తౌసిఫ్, జగదీష్, వైస్ ప్రిన్సిపల్ సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

సాధన స్కూల్ విద్యార్థుల విజయఢంకా

ప్రజాశక్తి - కదిరి టౌన్

పదవ తరగతి ఫలితాలలో సాధన పాఠశాల విద్యార్థులు విజయ ఢంకా మోగించారని ఆపాఠశాల కరెస్పాండెంట్ గౌస్ పీర్ పేర్కొన్నారు. పాఠశాలకు చెందిన మేఘన 592, నిహారిక 590, బాలాజీ 581, లిఖిత 580, సీమ ఆఫ్రిన్ 579, చరణ్ 577, చైతన్య లహరి 577, ప్రణీత 576 మార్కులు సాధించారు. 500 మార్కులకు పైగా 48 మంది విద్యార్థులు సాధించినట్లు యాజమాన్యం తెలిపింది. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సాదిక్‌బాషా, కరస్పాండెంట్ గౌస్‌పీర్ విద్యార్థులను అభినందించారు.







టెన్త్‌లో 'ఎంజేపీ' హవా

ప్రజాశక్తి-పెనుకొండ

పదో తరగతి పరీక్షల్లోనూ మహాత్మా జ్యోతిరావు పూలే(ఎంజేపీ) బీసీ గురుకుల విద్యార్థులు టాప్ లేపారు. బుధవారం విడుదలైన టెన్త్ పరీక్షల్లో ఎంజేపీ బీసీ స్కూల్ విద్యార్థులు 95 శాతం మేర ఉత్తీర్ణతీ సాధించారు. ఇటీవల విడుదలైన ఇంటర్ పరీక్షల్లోనూ ఎంజేపీ విద్యార్థులు ప్రభంజనం సృష్టించిన విషయం విధితమే. ఎంజేపీ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించడంపై రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత హర్షం వ్యక్తంచేశారు. రాష్ట్రస్థాయి ఉత్తీర్ణత కంటే అధికంగా ఎంజేపీ విద్యార్థుల ఉత్తీర్ణత శాతం అధికంగా ఉండడంపై ఆమె ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్ర స్థాయి ఫలితాల్లో 81.14 శాతం మేర ఉత్తీర్ణత శాతం నమోదైంది. ఈ ఫలితాల్లో బీసీ వెల్ఫేర్ కు చెందిన ఎంజేపీ స్కూళ్ల విద్యార్థులు 95 శాతం ఉత్తీర్ణతతో సత్తా చాటారు. రాష్ట్ర వ్యాప్తంగా 102 ఎంజేపీ స్కూళ్లకు చెందిన 5,788 మంది విద్యార్థులు టెన్త్ పరీక్షలకు హాజరయ్యారు. వారిలో 95 శాతం మంది పాసయ్యారు.

29 స్కూళ్లలో వంద శాతం ఫలితాలు

ఈ ఏడాది మార్చిలో జరిగిన పదో తరగతి పరీక్షలకు ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ కు చెందిన 11,819 పాఠశాలలకు చెందిన 6,14,459 మంది విద్యార్థులు హాజరయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా 102 ఎంజేపీ స్కూళ్లకు చెందిన 5,788 మంది విద్యార్థులకు పరీక్ష రాశారు. వారిలో 95 శాతం మంది పదో తరగతి పరీక్షల్లో పాసైయ్యారు. 29 ఎంజేపీ స్కూళ్లలో వంద శాతం మేర ఉత్తీర్ణత సాధించడం విశేషం.

రాష్ట్ర సగటు ఫలితాలు కంటే అధికం

ఇంటర్ ఫలితాలు మాదిరిగానే టెన్త్ ఫలితాల్లో ఎంజేపీ స్కూళ్లు అత్యుత్తమ ఫలితాలు సాధించాయి. రాష్ట్ర స్థాయి సగటు ఫలితాలు పరిశీలిస్తే 81.14 శాతంగా నమోదైంది. ఎంజేపీ స్కూళ్ల విద్యార్థులు 95 శాతం మేర ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ ఫలితాల్లోనూ ఎంజేపీ కళాశాలలు అత్యుత్తమ ఫలితాలు సాధించిన విషయం విధితమే. ఇంటర్ రాష్ట్ర స్థాయి సగటు ఫలితాలు పరిశీలిస్తే... ఫస్ట్ ఇంటర్ లో 70 శాతం ఫలితాలు రాగా, ఎంజేపీ కళాశాలు 92.40 శాతం మేర ఫలితాలు సాధించాయి. ఇంటర్ సెకండియర్ లో రాష్ట్ర వ్యాప్తంగా 83 శాతం మేర ఫలితాలు రాగా, ఎంజేపీ కళాశాల విద్యార్థులు 98 శాతం మేర ఉత్తీర్ణత సాధించడం విశేషం.

ఫలితాలపై మంత్రి సవిత హర్షం

ఎంజేపీ బీసీ విద్యార్థులదే పైచేయి

రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ రెసిడెన్షియల్ స్కూళ్లు, కేజీబీవీ, మోడల్ స్కూళ్లు, ప్రభుత్వ పాఠశాలల ఫలితాలు పరిశీలిస్తే... ఏపీ రెసిడెన్షియల్ స్కూళ్లతో సమానంగా ఎంజేపీ బీసీ స్కూళ్లు అత్యుత్తమ ఫలితాలు సాధించాయి. ఏపీ మోడల్ స్కూళ్లు 84 శాతం, సోషల్ వెల్ఫేర్ స్కూళ్లు 89.5 శాతం, ట్రైబల్ వెల్ఫేర్ 67.6 శాతం, కేజీబీవీ పాఠశాలలు 83 శాతం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు 71.9 శాతం, ఎయిడెడ్ స్కూళ్లు 73.3 శాతం, మున్సిపల్ పాఠశాలలు 69.3 శాతం, ప్రభుత్వ పాఠశాలలు 62.7 శాతం మాత్రమే ఫలితాలు సాధించాయి. ఏపీ రెసిడెన్షియల్ స్కూళ్లు 95 శాతం మేర ఫలితాలు సాధించాయి. వాటితో సమానంగా ఎంజేపీ స్కూళ్లు కూడా 95 శాతం మేర ఫలితాలు సాధించడం విశేషం.

మండల టాపర్ సాధిక

ప్రజాశక్తి - నల్లచెరువు

పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో జడ్పీహెచ్ హై స్కూల్ పాఠశాలకు చెందిన సాధిక 593 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది మొత్తం 281 పరీక్షలకు హాజరు కాగా 171 మంది పాస్ అయినట్లు అధికారులు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రత్యేక సన్మానం కార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్లు ఎంఇఒ తిరుపాల్ నాయక్ తెలిపారు.

అగళిలో 71 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి - అగళి

పది పరీక్షల ఫలితాల్లో అగళి మండలం 71 శాతం ఉత్తీర్ణత సాధించింది. ఆరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు కేజీబీవీ మోడల్ స్కూల్‌కు చెందిన మొత్తం 336 మంది పరీక్ష రాయగా 236 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఇఒ చంద్రశేఖర్ నాయుడు తెలిపారు.

కొత్తచెరువులో 84.32 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి - కొత్తచెరువు

మండల వ్యాప్తంగా పది పరీక్షల ఉత్తీర్ణత శాతం 84.32 శాతంగా నమోదయిందని ఎంఇఒ జయచంద్ర తెలిపారు. మండల వ్యాప్తంగా 440 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 371 మంది ఉత్తీర్ణత సాధించారని చెప్పారు. చనరాశి పల్లి ఉన్నత పాఠశాలకు చెందిన జహీర్ భాష 583 మార్కులు సాధించారన్నారు. కేసాపురం ప్రభుత్వ పాఠశాలకు చెందిన సంతోష్ కుమార్ రెడ్డి 581 మార్కులతో రెండవ స్థానం నిలిచారన్నారు. కొత్తచెరువు లోనే గర్ల్స్ హై స్కూల్ కు చెందిన బ్రహ్మాణి రెడ్డి 577 మార్కులతో మూడవ స్థానంలో నిలిచారన్నారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి -ధర్మవరం రూరల్

పట్టణంలోని సంజయ్ నగర్ లో గల బిఎస్సార్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు పది పరీక్ష ఫలితాలలో ఉత్తమ ప్రతిభను చాటారని హెడ్మాస్టర్ ఉమాపతి తెలిపారు. 80 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం ఆనందంఆ ఉందన్నారు. 189 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 151 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. 500 మార్కులు పైగా 55 మంది విద్యార్థులు సంపాదించారన్నారు. పి. జ్ఞాపిక 586, డి. అక్షయ 585, పి. లక్ష్మి 582, డి. కీర్తన 582, కె. వైష్ణ సహస్ర 575, పి. మధుమిత్రా 575 మార్కులు సాధించారన్నారు. ప్రతిభా విద్యార్థులను హెడ్మాస్టర్ తో పాటు ఉపాధ్యాయులు, పాఠశాల కమిటీ సభ్యులు అభినందించారు.

తలుపుల విద్యార్థుల సత్తా

ప్రజాశక్తి - తలుపుల

పది ఫలితాల్లో తలుపుల మండల విద్యార్థులు ప్రతిభ చాటారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 139 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 123 మంది ఉత్తీర్ణత సాధించారు. పి మనిషా 581, శ్రీనాథ్ 580, నూరు మొహమ్మద్ 576 మార్కులు సాధించారు. కేజీబీవీలో 37 మంది విద్యార్థులు పరీక్షలు 33 మంది విద్యార్థులు పాసయ్యారు. బి మహాలక్ష్మి 516, ఆర్ శైలజ 514 మార్కులు సాధించారు. గుడివారిపల్లి జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ 82 శాతం, ఉబరవాండ్లపల్లి జడ్పిహెచ్ఎస్ హైస్కూల్ 82 శాతం, కుర్లి జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ 70శాతం, ఓబుల్ రెడ్డి పల్లి జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారు.

గాండ్లపెంటలో 84 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి - గాండ్లపెంట

పదవ తరగతి ఫలితాల్లో మండలంలో 84 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని ఎంఇఒ కృష్ణ నాయక్ తెలిపారు 290 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 242 మంది ఉత్తీర్ణులయ్యారు. ఆదర్శ పాఠశాలలో సి కీర్తన 588 మార్కులు సాధించింది. గాండపెంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏ గంగాదేవి 570 మార్కులు సాధించిందని ఎంఇఒ తెలిపారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల హవా

ప్రజాశక్తి - బుక్కపట్నం

పదవ తరగతి పరీక్షలలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు తమ సత్తా చాటారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి హరీష్ 594 మార్కులతో అత్యుత్తమ ఫలితాలు సాధించి మండల టాపర్‌గా నిలిచారు. అదేవిధంగా సిద్దరాంపురం ప్రభుత్వ పాఠశాల విద్యార్థి లోకేష్ 591 మార్కుల తో రెండవ స్థానంలో, పాముదుర్తి ఉన్నత పాఠశాల విద్యార్థిని నికిత 579 మార్కులతో మూడవ స్థానంలో నిలిచారు. మండల కేంద్రానికి చెందిన టాపర్ హరీష్ ను తల్లిదండ్రులు, ఎంఇఒ గోపాల నాయక్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు జగదీష్ అధ్యాపకులు అభినందించారు. మండల వ్యాప్తంగా 426 మంది పరీక్షలు రాయగా, 333 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని ఎంఇఒ తెలిపారు.

సమస్యల పరిష్కారం కోసమే ప్రజా గ్రీవెన్స్

ఎమ్మెల్యే పల్లె సింధూర

ప్రజాశక్తి - ఓబుళదేవర చెరువు

సమస్యల పరిష్కారం కోసమే ప్రజాగ్రీవెన్స్ నిర్వహిస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర తెలిపారు. నియోజవర్గ స్థాయి ప్రజా గ్రీవెన్స్‌ను బుధవారం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రజా గ్రీవెన్స్‌లో పాల్గొన్నారు. ఓడి చెరువు, నల్లమాడ ,ఆమడ గూరు మండలాల ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. అలాగేఓడి చెరువు సబ్ స్టేషన్ లో వ్యవసాయ రంగానికి సంబంధించిన ట్రాన్స్ ఫార్మర్లను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పిట్ట ఓబుల్ రెడ్డి, మండల కన్వీనర్ జయచంద్ర, మూడు మండలాల తహాశీల్దారులు, ఎంపీడీవోలు, ఆర్ఐలు, ప్రభుత్వ అధికారులు ,స్థానిక ప్రజా ప్రతినిధులు, టిడిపి నాయకులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కియా సహకారంతో అభివృద్ధి పనులకు శ్రీకారం : మంత్రి సవిత

ప్రజాశక్తి-పెనుకొండ

కియా కార్ల పరిశ్రమ రాకతో అమ్మవారు పల్లి కి అంతర్జాతీయ కీర్తి లభించిందని అందుకు కారణం చంద్రబాబునాయుడే అని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత అన్నారు. బుధవారం మండల పరిధిలోని అమ్మవారుపల్లి లో1.80 లక్షల లీటర్ల నిల్వ సామర్థ్యం గల రెండు ఓ హెచ్ ఆర్ ట్యాంకులు, మోడల్ అంగన్వాడి కేంద్రానికి కియా సీఈవో కబ్డాంగ్లీ, లీగల్ అడ్వైజర్ యాంగ్లీమా తో కలిసి మంత్రి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ. కియా సహకారంతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పరిశ్రమలతో పాటు రాష్ట్రం అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. గొల్లపల్లి రిజర్వాయర్, కియా పరిశ్రమతో ఇక్కడి ప్రాంతం అభివృద్ధి చెందిందని చెప్పారు. లక్ష మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి లభిస్తోందన్నారు. కియా కార్ల పరిశ్రమ యాజమాన్యం సామాజిక బాధ్యతతో అమ్మవారిపల్లిలో నీటి సమస్య తీర్చడానికి రెండు ఓవర్ హెడ్ ట్యాంకులతో పాటు,మోడల్ అంగన్వాడి కేంద్రాన్ని నిర్మిస్తున్నారన్నారు. సుస్థిర అభివృద్ధిని నడిపించడానికి చుట్టుపక్కల గ్రామాల నివాసితుల జీవన నాణ్యతను మెరుగుపరచడానికి కియా కంపెనీ సహాయం అందిస్తోందన్నారు. పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి సి ఎస్ ఆర్ నిధుల తో రూ.2 కోట్లతో ఆధునిక వైద్య పరికరాలు అందించడం శుభపరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొల్లకుంట అంజనప్ప, మాజీ జడ్పిటిసిలు నారాయణస్వామి మునిమడుగు వెంకట రాముడు రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కేశవయ్య , రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు, నాయకులు కృష్ణమూర్తి లక్ష్మీనారాయణ రెడ్డి, పోతిరెడ్డి, రామకష్ణ, మాజీ సర్పంచి సూర్యనారాయణ, పార్టీ పట్టణ కన్వీనర్ శ్రీరాములు యాదవ్, త్రివేంద్ర నాయుడు, సోమశేఖర్, కియా ప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పదిలో మెరిసిన ప్రభుత్వపాఠశాల విద్యార్థులు

ప్రజాశక్తి - కదిరి టౌన్

పది ఫలితాలలో ప్రభుత్వ విద్యార్థులు మెరిశారు .కదిరి పట్టణంలోని వీవర్స్ కాలనీ మున్సిపల్ హైస్కూల్‌లో 166 మంది విద్యార్థులరీక్షలు రాయగా అందులో 109 మంది ఉత్తీర్ణత సాధించినట్లు హెడ్మాస్టర్ నాగరాజు తెలిపారు. మొదటి శ్రేణిలో 79 మంది, ద్వితీయ శ్రేణిలో 23 మంది, తృతీయ స్థానంలో ఏడుగురు విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. 500 మార్కులు పైగా 16 మంది విద్యార్థులు సాధించారన్నారు. అందులో భరత యాదవ్ 583 మార్కులతో పాఠశాల టాపర్‌గా, . నవాజ్ 577, జ్యోష్ణప్రియ 551 మార్కులతో పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చారని ప్రధానోపాధ్యాయుడు అన్నారు. విద్యారుల ఉత్తీర్ణత కోసం శ్రమించిన ఉపాధ్యాయులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

ముదిగుబ్బ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - ముదిగుబ్బ

పది ఫలితాల్లో మండల విద్యార్థులు ప్రతిభ కనపర్చారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులు ప్రైవేటు పాఠశాలల విద్యార్థులతో పోటీపడి ఫలితాలు సాధించారని ఎంఇఒ రమణప్ప తెలిపారు. బాలుర హైస్కూల్లో హర్షవర్ధన్ 589, నరసింహదేవా 585 మార్కులు సాధించారన్నారు. బాలికల పాఠశాలలో ఎస్.శివాని 575, పివిఎస్ పాఠశాల విద్యార్థిని జయస్వీన్, 577, మార్కులు సాధించిందన్నారు. అదేవిధంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలు ఉత్తమ ఫలితాలు సాధించాయన్నారు.

మండల టాపర్‌గా నల్లబోయినపల్లి పాఠశాల విద్యార్థి

ప్రజాశక్తి - బత్తలపల్లి

పదవ తరగతి ఫలితాల్లో మండలంలోని నల్లబోయినపల్లి ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థి మండల టాపర్ గా నిలిచారు. పాఠశాలకు చెందిన విద్యార్థి కప్పల అజయ్ కుమార్ 590 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచారు. కాటంకుంట గ్రామానికి చెందిన కప్పల రామ్మోహన్ కుమారుడు అజయ్ కుమార్ మండల టాపర్ గా నిలవడంతో పాఠశాల ఉపాధ్యాయులతో పాటు గ్రామస్తులు అభినందించారు.

సత్తా చాటిన సాయి అశ్రిత్

ప్రజాశక్తి-హిందూపురం



వ్యవసాయ మార్కెట్ ట్రేడర్స్ అసోసియేషన్ నాయకులు కెపి శ్రీకాంత్ కుమారుడు విజయవాడలోని శ్రీ చైతన్య పాఠశాలలో చదువుతున్నాడు. రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన 10వ తరగతి ఫలితాల్లో సాయి అశ్రిత్ సత్తా చాటారు. ప్రతిభ కనబర్చిన సాయి అశ్రిత్ కు పట్టణ ఆర్యవైశ్య సంఘం నాయకులతో పాటు వ్యాపారులు అభినందించారు.

ఉపాధ్యాయుడికి సన్మానం

ప్రజాశక్తి - ఓబుళదేవర చెరువు

మండలంలోని డబురు వారి పల్లి ప్రాథమిక పాఠశాలలో గత నెల రోజుల నుండి విద్యార్థులకు ఉదయం పలహారంగా అందించిన ఉపాధ్యాయుడు నాగరాజును ఎంఇఒ సురేష్‌బాబు, గ్రామస్తులు బుధవారం సన్మానించారు. పాఠశాలకు వచ్చే విద్యార్థులకు ఆయన సొంత ఖర్చులతో టిఫిన్ అందించడం హర్షనీయమన్నారు.